
www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 8 ఏప్రిల్ 2023



రైతు భరోసా కోసం గ్రీవెన్స్ పోర్టల్

ప్రజాశక్తి-మండపేట

రైతుభరోసా పోర్టల్లో గ్రీవెన్స్ పోర్టల్ తిరిగి ప్రారంభమైందని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాయవరం మండల వ్యవసాయ అధికారి కె.ప్రభాకర్ అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్ఆర్ రైతు భరోసాకు అర్హత ఉండి, వారి బ్యాంకు ఖాతాలో నగదు జమ కాని రైతులు, రైతు భరోసా తీసుకుంటూ చనిపోయిన రైతులెవరైనా ఉంటే వారి కుటుంబ సభ్యులు అర్హత పొందడానికి అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు రైతుభరోసా పొందని కుటుంబంలో ఎవరైనా భూమి కొనుగోలు చేసి నట్టైతే అటువంటి వారు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. నమోదు కోసం సమీపంలోని రైతు భరోసా కేంద్రానికి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు తీసుకు వెళ్లాలని ఆయన తెలిపారు.

పరాయి పంచన పాఠాలు

- పాఠశాల స్లాబ్ తొలగించారు.. నిర్మాణం మరిచారు
- గుడిలో చదువుకుంటున్న విద్యార్థులు
- 5 నెలలుగా అవస్థలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని శివల గ్రామపంచాయతీలోని దళితవాడలో గల ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. ఈ పాఠశాల్లో ఒకటి నుంచి ఐదు తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాల్లో మొత్తం 22 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలకు మరమ్మతుల పేరుతో శ్లాబ్ తొలగించడంతో విద్యార్థులంతా దగ్గరలోని రామాలయంలో చదువు కుంటున్నారు. గత ఐదు నెలలుగా విద్యార్థులందరికీ రామాలయమే పాఠశాల గా మారింది. అభివృదివివరాల్లోకి వెళితే..

శిథిలావస్థకు చేరుకున్న శివల గ్రామపంచాయతీలోని దళితవాడలో గల ప్రాథమిక పాఠశాలను నాడు-నేడు పథకంలో భాగంగా అభివద్ధి చేయాలని అంచనాలు రూపొందించారు. గత ఏడాది డిసెంబర్లో పాఠశాల పై శ్లాబ్ పూర్తిగా తొలగించారు. అప్పటినుంచి విద్యార్థులకు వేరేచోట అవకాశం లేకపోవడంతో దళిత వాడలోని రామాలయంలో 22 మంది విద్యార్థులంతాఒకే చోట కూర్చుని విద్యాభ్యాసం చేస్తున్నారు ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు టేకు శ్రీనివాస్,



దళితవాడలోని స్లాబ్ తొలగించిన ప్రాథమిక పాఠశాల ఇదే



గుడి ఆవరణలో చదువుకుంటున్న విద్యార్థులు

మరో ఉపాధ్యాయుడు రామకృష్ణ ఈ రామాలయంలోనే పాఠాలు బోధిస్తున్నారు. గుడిలో నిర్వహిస్తున్న ఈ బడిలో అన్ని తరగతులు ఒకే చోట నిర్వహించడం వల్ల అటు విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాల మరమ్మతులు వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సిద్ధం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు. డిసెంబర్లో పాఠశాల శ్లాబ్ తొలగించారు. అయితే ఇప్పటికి అయిదు నెలలు గడుస్తున్నా అభివద్ధి పనులు కాలేదని పలువురు చెబుతున్నారు.

పాఠశాల అభివృద్ధికి చర్యలు

ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి ఎ.నాగరాజును వివరణ కోరగా ఆయన స్పందించారు. పాఠశాల్లో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. శ్లాబు ఆలస్యం కావడానికి కారణాలు ఏమిటో స్థానిక ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకుంటానని అన్నారు. వీలైనంత త్వరగా పాఠశాల అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.

'అమలాపురం' అల్లర్ల కేసులు త్వరలోనే ఎత్తివేత

మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి అమలాపురం

అమలాపురం అల్లర్ల కేసులు త్వరలోనే ఎత్తివేస్తారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అమలాపురంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నానని అన్నారు. ఈ కేసుల్లో చాలామంది అమాయకులు బలైపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకునే విద్యార్థుల పట్ల తనకు సానుభూతి ఉందని,



మాట్లాడుతున్న మంత్రి పినిపే విశ్వరూప్

కేసులు ఎత్తివేతలో తనకు ఎటువంటి అభ్యంతరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంఎల్సిలు కుడుపూడి సూర్య నారాయణ రావు, బొమ్మి ఇజ్రాయేల్, యువనేత పినిపే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యదర్శికి సన్మానం

ప్రజాశక్తి-అయినవిల్లి

నియోజక వర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ ఇటీవల అమలాపురం బార్ అసోసి యేషన్ కార్యదర్శిగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా పలు వురు నియోజకవర్గ నాయ కులు ఆయనను వెలువలపల్లి లోని ఆయన స్వగృ హం వద్ద శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగేష్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వక్కలంక బుల్లియ్య, ఎస్సి సెల్ నియోజక వర్గ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వర రావు, పార్లమె ంట్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి చుట్టుగుళ్ళ



భాస్కర్జోగేష్ను సత్కరిస్తున్న నాయకులు

కిషోర్, నియోజక వర్గ ఎస్సి సెల్ అధికార ప్రతినిధి చిన్నం బాల విజయా రావు, మాజీ ఎంపిటిసి సభ్యుడు పైడి బుజ్జి, అయినవిల్లి సర్పంచ్ కాకర బాబ్జి, పి.గన్నవరం సర్పంచ్ బొండాడ నాగమణి, ఎస్సి సెల్ నాయకుడు గోగి రమేష్ , సమన్వయ కమిటీ సభ్యుడు మోర్త వెంకటేశ్వరరావు , రాష్ట్ర హెచ్.ఆర్.డి.సభ్యులు నేదునూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



నిర్మానుష్యంగా ద్రాక్షారామ-రామచంద్రపురం రహదారి

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

నిర్మానుష్యంగా రహదారులు

ప్రజాశక్తి-రామచంద్రపురం


కొద్ది రోజల నుంచి ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరగడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. శుక్రవారం ష్ణోగ్రత 36 డిగ్రీలకు చేరుకోవడంతో ప్రజలు అల్లాడిపోయారు. పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా మధ్యాహ్నం కల్లా మెయిన్ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ద్రాక్షారామ-కాకినాడ, ద్రాక్షారామ-యానాం, ద్రాక్షారామ-రామచంద్రపురం రహదారులు జన సంచారం లేక వెలవెలబోయాయి. మరోవైపు వేసవి తాపానికి వద్ధులు, పిల్లలు ఉక్క పోత తో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ఆర్బికెల్లో ధాన్యం రవాణా ఛార్జీల వివరాలు

'ప్రజాశక్తి' కథనానికి అధికారుల స్పందన

ప్రజాశక్తి రామచంద్రపురం

'ప్రజాశక్తి'లో శుక్రవారం 'రైతుల కష్టం దళారుల పాలు" అనే శీర్షిక తో ప్రచురితమైన వార్తకు జిల్లా అధికారులు స్పందించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన రవాణా ఛార్జీల వివరాలకు అన్ని ఆర్బికెల్లో ఉంచుతారని అధికారులు తెలిపారు. గత ఏడాది ఖరీఫ్ ధాన్యం సేకరణ సమయం లో ప్రభుత్వ మద్దతు ధరతో పాటు అదనంగా గొనేసంచులకు, కూలీలకు, రవాణా ఛార్జీలు విడివిడిగా రైతు సమకర్చుకుంటే, ఆన్లైన్లో ఆవివరాలు నమోదు చేసి నేరుగా రైతు ఖాతాకు ట్రాన్స్పోర్టు ఛార్జీలు జమ చేస్తారని జిల్లా అధికారులు తెలిపారు. అదేవిధంగా బయటి ఏజెన్సీస్లు సమకూర్చిస్తే ఆన్లైన్లో వారి పేరునే నమోదు అయితే వారి ఖాతాలకే సొమ్ము జమ చేస్తారన్నారు. దీనికి సంబంధించిన జాబితాలు సోమవారం నుంచి అన్ని



రైతు భరోసా కేంద్రం

ఆర్బికె కేంద్రాల్లోనూ, సొసైటీలోనూ ప్రచురించి ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. రైతులు ఇప్పటికే రవాణా ఛార్జీలు రూ.1కోటి 29 లక్షల 25 వేలు వరకు చెల్లించామని అధికారులు సంబంధిత ట్రాక్టర్ యజమాని వివరాలు ఆధారంగా ట్రాన్స్పోర్ట్ ఛార్జీలను పొందవలదినదిగా రైతులకు తెలియజేశారు. ఈవిషయం లో మరింత సమాచారం కొరకు మీ గ్రామ ఆర్బికెలను సంప్రదించాలని సూచించారు.

ఎంఎల్ఎను కలిసిన కొత్తపేట బార్ అసోసియేషన్

ప్రజాశక్తి-కొత్తపేట

నూతనంగా ఎన్నికైన కొత్తపేట బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా శు క్రవారం ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కొత్తపేట బార్ అసోసియేషన్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఎంఎల్ఎను వారు కోరారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ కొత్తపేట బార్ అసోసి యేషన్ అభివృద్ధికి పూర్తి సహకాకం అందిస్తానని



ఎంఎల్ఎ జగ్గిరెడ్డికి మొక్క అందజేస్తున్న దృశ్యం

తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సత్యవాడ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధాన కాలువలో నరికి వదిలేసిన చెట్టు

చెట్లు కోశారు.. వదిలేసారు..

ప్రజాశక్తి-కొత్తపేట

ఫారెస్ట్ సిబ్బంది రోడ్లకిరువైపులా చెట్లు నాటేందుకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఇవ్వడంతో వారు ముందు చూపు లేకుండా ఎక్కడ పడితే అక్కడ చెట్లు నాటుతున్నారు. అక్కడడితో వారు చేతులు దులుపుకుని బిల్లులు జేబులో వేసుకుని వెళుతున్నారు. అవి పెరిగి పెద్దవై రోడ్లకు అడ్డంగాచ, కరెంటు లైన్ల కింద పెరగడంతో వారి అవసరం కొద్దీ చెట్లను నరికివేస్తున్నారు. కానీ నరికిన చెట్లు ఎక్కడికక్కడే వదిలేయడంతో పంట కాలువలు కాకుండా ప్రధాన కాలువలు కూడా పెద్ద చెట్లు పడటంతో పూర్తిగా మూసుకుపోయి కింద ప్రాంతాలకు నీరు చేరక ఆ చెట్టు కొమ్మలకు కాలువలో వెళ్లే వ్యర్థాలు చిక్కుకుని చుట్టుపక్కల వారికి దుర్వాసన వస్తోంది. దీంతో రైతులకు నీరందక నానా అవస్థలూ పడుతున్నారు. మండల పరిధిలోని గొలకోటివారిపాలెం బంకు దాటిన తర్వాత పెద్ద చెట్టును కోసి వదిలేశారు.

ఆరోగ్య పరిరక్షణపై అవగాహనా ర్యాలీలు



అమలాపురంలో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న దశ్యం

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని పలువురు వైద్య శాఖ అధికారులు, ప్రముఖులు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాలో అవగాహనార్యాలీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

అమలాపురం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా శుక్రవారం వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నల్లవంతెన, ఎర్రవంతెన హైస్కూల్ రోడ్డు, భూ పయ్యఅగ్రహారం కాలేజీ రోడ్డు, కూచిమంచి అగ్రహారం మీదుగా గడియారం స్తంభం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా వాకర్స్ హెల్త్ క్లబ్ సభ్యులు ఆరోగ్యమే మహా భాగ్యం అంటూ సైకిల్ పై తిరుగుతూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి వాకర్స్ అధ్యక్షులు వైయస్ఎన్.మూర్తి, కార్యదర్శి కష్ణ కామేశ్వరరావు, ప్రొఫెసర్ గోకరకొండ నాగేంద్ర, పచ్చిగోళ్ళ శ్రీను, తేతల సత్యనారాయణ రెడ్డి, డా.విష్ణుమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్, అన్యం రాంబాబు, డిఎస్పి పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** ప్రజలంతా ఆరోగ్యంపట్ల శ్రద్ధచూపాలని పిహెచ్సి వైద్యురాలు సువర్చల అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చొప్పెల్ల పిహెచ్సి పరిధిలోగల గ్రామాల్లో ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు బిపి, షుగర్ పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రాణాంతకమైన గుట్కా, ఖైనీ, పొగాకు, మద్యం అలవాటు ఉన్న వారు వాటికి పూర్తిగా దూరమవ్వాలని వివరించారు. సరియైన ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు వెంకటేశ్వర్లు, సిహెచ్.బేబీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండలంలోని అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ పిఎస్ఎస్డి.రత్న కుమారి, డాక్టర్ జె.అనూజ ప్రియాంక అందరికీ ఆరోగ్యంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలు, ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటెడ్ బి.రామారావు, సూపర్వైజర్ పి.సురేష్, ఎంఎల్హెచ్పి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు. **అంబాజీపేట** ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా అంబాజీపేట పిహెచ్సి ఆధ్వర్యంలో శు క్రవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ జెవిఎస్ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ కొద్ది సమయం వ్యాయామానికి కేటాయించాలన్నారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. పిహెచ్సి పిహెచ్ఒ అప్పారావు మాట్లాడుతూ రూ.కోట్ల ఆస్తి కన్నా సంపూర్ణ ఆరోగ్యమే మిన్న అని అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా అంబాజీపేట పిహెచ్సి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్సి వైద్య సిబ్బంది, ఎఎన్ఎమ్ లు, ఆశాలు పాల్గొన్నారు.



అంగరలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



అంబాజీపేటలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న వైద్యసిబ్బంది



చొప్పెల్లలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న వైద్యసిబ్బంది

భూ వివాదంలో దాడి చేసిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి- అమలాపురం,అయినవిల్లి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలో భూవివాదం నేపథ్యంలో పోలీసులు ఒక వ్యక్తిని శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తొత్తరమూడిలో రెండు వర్గాల మధ్య భూమి కోసం గురువారం ఘర్షణ చోటు చేసకుకుంది. ఒక వర్గానికి చెందిన పలువురు మరో వర్గంపై దాడికి దిగి, గాయపరిచారు. దీనిపై గురువారం కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు తెలిపారు. అల్లవరం మండల బోడసకుర్రుకు చెందిన కలిగినీడి చంద్రశేఖర్, మేకల ఈశ్వరరావుల తొత్తరమూడిలో 3.11 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. ఈ భూమిలో కంచె వేయించేందుకు గురువారం కార్మికులతో వచ్చారు. ఆ భూమి తమ స్వాధీనంలో ఉందంటూ అదే గ్రామానికి చెందిన మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు వాదానికి దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. సుబ్రహ్మణ్యేశ్వరరావు వర్గానికి చెందిన మద్దాల రాజా, మద్దాల రవి, ఇండుగుల ఆనంద్, తాటికాయల సుధీర్, మరో వర్గానికి చెందిన కలిగినీడి చంద్రశేఖర్, మేకల ఈశ్వరరావు, అరవ పూర్ణచంద్రప్రసాద్, సురేంద్ర, విజయకుమార్పై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచారు. చంద్రశేఖర్ కారును కూడా ధ్వంసం చేశారు. గాయపడిన వారిని అమలాపురంలోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కలిగినీడి చంద్రశేఖర్, మేకల ఈశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. గొడవకు సంబంధించి గ్రామంలో కొబ్బరి తోట వద్ద పోలీస్ టికెట్ ఏర్పాటు చేశారు.


క్రీస్తు మార్గంలో పయనించాలి

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో శుక్రవారం గుడ్ఫ్రైడేను నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రత్యేక ప్రదర్శనలు జరిగాయి. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గాన్ని అనుసరించాలన్నారు.

మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గుడ్ ఫ్రైడేను శుభ శుక్రవారంగా క్రైస్తవులు జరుపుకున్నారు. స్థానిక ఆర్ సిఎం చర్చి ఆధ్వర్యంలో శిలువ యాగం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక పెద్ద కాలువ వంతెన నుండి కాలువ పువ్వు సెంటర్ వరకు ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. **కపిలేశ్వరపురం** మండలంలోని పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే నిర్వహించారు. కపిలేశ్వరపురం విలియం మేయర్ మిషనరీ ఆసుపత్రి నుంచి అర్సి యం చర్చి వరకు శిలువతో ర్యాలీ నిర్వహి ంచారు. **కొత్తపేట** మండలం లో బైబిలు మిషను బేతేలు మందిరంలో గుడ్ ఫ్రైడేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పులిదిండి కిరణ్, సుజి దంపతుల కుమారుడు వర్షిత్ ఏడుగురికి బైబిల్ బహూకరించారు.

కార్టూ'నిజం'



పలుచోట్ల 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం



నగరంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ చిట్టిబాబు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లా వైసిపి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శుక్రవారం పలువురు ప్రజాప్రతినిధులు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ప్రారంభించారు. వివరాలు ఇవి..

మామిడికుదురు పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. నగరం వైసిపి కార్యాలయంలో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సంక్షేమ ఫలాల గురించి ప్రజలతో మమేకమై తెలుసుకునే కార్యక్రమమే జగనన్న మా భవిష్యత్తు అన్నారు. నగరంలో ఎంఎల్ఎ ఇంటింటికీ వెళ్లి గడిచిన నాలుగేళ్ల కాలంలో జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమం పట్ల సంతప్తి చెందారని గహ యజమానిని అడిగారు. వారి అనుమతితో మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లు వారి ఇంటికి అతికించారు. ఈ నెల 20 వరకు వాలంటీర్ ప్రతి ఇంటికీ క్లస్టర్లో ఉన్న గహసారథులతో కలసి క్యాంపెయిన్ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం సర్పంచ్ సమాఖ్య అధ్యక్షులు తోలేటి బంగారు నాయుడు, అంబాజీపేట ఎంపిపి, జెడ్పిటిసి సభ్యులు దొమ్మేటి వెంకటేశ్వరరావు, బూడిద వరలక్ష్మి, ఎఎంసిసి ఛైర్మన్లు వేటుకూరి వెంకట్రాజు, నక్కా కష్ణవేణి, మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, కటకంశెట్టి ఆదిత్య, యువివి. సత్యనారాయణ, తులా గోపాలకష్ణ, సర్పంచ్లు, ఎంపిటిసిలు సభ్యులు పాల్గొన్నారు. **మండపేట** పట్టణంలోని 18వ వార్డు రామాలయం నుంచి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఎంఎల్సి తోట త్రిమూర్తులు సచివాలయ కన్వీనర్లు, గహసారథులతో కలసి శుక్రవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిలుగా మున్సిపల్ ఛైర్పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, వైసిపి రాష్ట్ర నాయకులు రెడ్డి రాధాకష్ణ, వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, కర్రి పాపారాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా, సిఎం జగన్ పరిపాలన నచ్చిందా లేదా వారి అభిప్రాయాలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాద్, చిట్టూరి సతీష్, మెండు దుర్గాభవాని, మెండు బాపిరాజు, గ్రంధి శ్రీనివాసు, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, కొప్పిరెడ్డి పద్మావతి, ముక్కా దాలియ్య సచివాలయాల కన్వీనర్ యరమాటి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** అంగర లో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎంఎల్సి తోట తనయుడు పథ్వీ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్పిటిసి సభ్యుడు పుట్టపూడి సూర్యనారాయణ మూర్తి, గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గహసారథులు, వైసిపి నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటా పర్యటించారు. మా నమ్మకం నువ్వే స్టిక్కర్లను గహాలకు అంటించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంగుమళ్ళ రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ యర్రా వీరన్న బాబు, మాజీ సర్పంచ్ సంకాబతుల స్వామికాపు తదితరులు, పాల్గొన్నారు. **రావులపాలెం** గత నాలుగేళ్ళుగా జగనన్న ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్ళి వివరించి, చేసింది చెప్పి వారి మద్దతు కోరతామని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నే మన భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్తపేట నియోజకవర్గంలో నియోజకవర్గ పరిశీలకులు కొమ్మన శివ తో కలసి కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం పేరిట నియోజకవర్గంలోని 1లక్షా 5 వేల కుటుంబాలను పార్టీ శ్రేణులు కలవనున్నారని ఆయన తెలిపారు. ఈ నాలుగేళ్ళల్లో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెబుతూ ఇంటింటికీ వెళ్లి కాగితం రూపంలో అందజేస్తూ ప్రజల అభిప్రాయం తెలుసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం ఎంపిపి కర్రి లక్ష్మీ నాగదేవి వీర్రెడ్డి, జెడ్పిటిసి సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ తదితరులు పాల్గొన్నారు.



మండపేటలోని18వవార్డులో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న ఎంఎల్సి తోట

నేరాలు ఘోరాలు


ప్రమాదంలో నుజ్జయిన కారు

రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్ మృతి

మరో ఐదుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఆలమూరు

216ఎ నంబరు జాతీయ రహదారిపై మూలస్థాన అగ్రహారం వద్ద గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్ మృతి చెందగా, మరో ఐదుయురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆలమూరు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న షిఫ్ట్ కారు అదుపు తప్పి డివైడర్ ఢీకొంది. అదే వేగంతో వెళ్లి పక్కనే ఉన్న ఇటుక ట్రాక్టర్ను ఢీకొని రోడ్డుపై పల్టీ కొట్టి సమీపంలో ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ఘటనలో కడియం మండలంలోని వేమగిరి తోటకు చెందిన కారు డ్రైవర్ కాండ్రేగుల జానకి రామయ్య (23) సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న మరో నలుగురుతో పాటుగా ద్విచక్ర వాహన దారుడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్ పై రాజమహేంద్రవరం తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనధికారంగా ఇటుక లోడుతో హైవే పక్కనే పార్కింగ్ చేసిన ఇటుక ట్రాక్టర్ డ్రైవర్ పై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-చాగల్లు

లారీ ఢీ కొన్న సంఘటనలో ఒక వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఈ సంఘటన మండలంలో బ్రాహ్మణగూడెం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణగూడెం గ్రామానికి ఉబ గమనియల్(77) టీ తాగుతున్నందుకు కాఫీ హోటల్కు వెళుతున్నాడు. ఈ సమయంలో నిడదవోలు నుంచి పంగిడి వెళ్లే లారీ అతనిని ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన అతనిని 108 వాహనంలో నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తుండగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని కుమారుడు వీర్రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సిహెచ్.రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


కిషోర్ మృతదేహం

గుళికలు తిన్న వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

డ్వాక్రా డబ్బుల విషయంలో భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో గుళికలు తిని భర్త మృతి చెందాడు. ఈ సంఘటన వాదాలకుంట గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. వాదాలకుంటకు చెందిన ఎలిపిన కిషోర్ వ్యవసాయ కూలి. తన భార్య శిరీషకు డ్వాక్రా లోను రావడంతో, డబ్బులు ఇవ్వాలని కిషోర్ అడిగాడు. డబ్బులు ఇచ్చేందుకు ఆమె నిరాకరించడంతో కిషోర్ శుక్రవారం ఉదయం గుళికలు తిన్నాడు. స్థానికులు అతనిని చికిత్స నిమిత్తం గోపాలపురం తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని కొవ్వూరు తరలిస్తునట్లు తెలిపారు.

మృతుని ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఎర్రవరం జాతీయ రహదారిపై పేరవరం సెంటర్ వద్ద గురువారం లభించిన గుర్తు తెలియని మృతదేహం వివరాలు తెలిసినట్టు ఏలేశ్వరం ఎస్హెచ్ ఒ మాణిక్యం తెలిపారు. మృతుడు ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన లొండ సుబ్బారావు (45) గా గుర్తించా మన్నారు. ప్రమాద వివరాలు తెలియవలసి ఉందన్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారన్నారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలించామన్నారు.


స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎస్ఇబి అధికారులు

మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పట్టణం లో 100 మద్యం సీసాలను శుక్రవారం ఎస్ఇబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజమహేంద్రవరం ఎస్ఇబి సిఐ వీరబాబు ఆధ్వర్యంలో అమలాపురం మార్కెట్ లో బుంగా శ్రీను ఇంటిపై దాడి చేశారు. ఈ దాడుల్లో యానాం మద్యాన్ని ఎస్ఇబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

నిలువెత్తు నిర్లక్ష్యం..


నాసికరంగా నిర్మిస్తున్న రోడ్డు

- రూ.17 కోట్లతో అభివృద్ధి పనుల్లో డొల్లతనం
- చూసి చూడనట్లు వదిలేస్తున్న అధికారులు
- గుత్తేదారుడు రూ.3 లక్షలు ఎవరికి ఇచ్చినట్లు


తిరస్కరించి వెనక్కి పంపిన గ్రావెల్తో పనులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడలో జెఎన్టియూ పరిధి సుమారు 100 ఎకరాల్లో ఉంది. దీనికి అను గుణంగా గతంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టిన ఎక్కడా గాని డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టలేదు. వర్షం పడితేభూముల ఇంకిపోవడం తప్ప బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో జెఎన్టియూలోఎన్నో ఏళ్లుగాడ్రైనేజీ సమస్య ఉన్నగాని పట్టించుకునే నాధుడే కరవయ్యారు. ఇదిలా ఉండగా కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ(జెఎన్టియూకెలో) రూ.17 కోట్లతో రోడ్ల మరమ్మతులు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టేందుకు అధికారుల నిర్ణయం తీసుకున్నారు.

జెఎన్టియూ నుంచి దీనికి అనుబంధం సంస్థ కళాశాలల నుంచి ప్రతి సంవత్సరం లక్షలది మంది విద్యార్థులు విద్యను అభ్యసించి సర్టిఫికెట్ల కోసం వర్సిటీకి రావాలి. గతంలో జెఎన్టియుకు వచ్చిన ప్రతి విద్యార్థికి రోడ్లపై నిలిచే వర్షపు నీరుతో తీవ్ర ఇబ్బందులు పడేవారు. సర్టిఫికెట్లు తీసుకుని ప్రధాన కార్యాలయం వద్ద తీవ్ర స్థాయిలో మురుగునీరు పేరుకుపోవడంతో పాటు, దుర్వాసన, దోమల తాకిడి అధికంగా ఉండడంతో ఇక్కడ చదువుకునే విద్యార్థులతో పాటుగా ఇతర జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులు పడేవారు. వీటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని జెఎన్టియు రూ.17 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించుకుంది. అందుకు అనుగుణంగానే టెండర్లు పిలవగా హైదరాబాద్కు చెందిన ఓ ప్రముఖ కంపెనీ టెండర్ను దేజిక్కించుకొని పనులు ప్రారంభించింది.

- అభివృద్ధి పనుల్లో లోపించిన నాణ్యత

.విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని చేపడుతున్న వర్షం నీరు, మురుగు నీరు బయటకు పోవడానికి మార్గం లేని రోడ్లను ఎత్తు చేయడంతో పాటు డ్రెయినేజీలు నిర్మాణం చేపట్టి నీరు అంతటిని బయటకు నీరును తొడి వేసేందుకు ఈ నిర్మాణ పనులు చేపడుతున్నారు. రోడ్లు ఎత్తి చేసేందుకు వాడే దారిలో పూర్తిగా మట్టి పేరుకుపోయి ఉందని, అయినా దీనిపైనే రహదారులు ఎత్తు చేసందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారనిపలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనుల్లో పూర్తిస్థాయిలో నాణ్యత లోపిస్తోందని ,జెఎన్టియుకి సంబంధించిన డిఇలు, ఎఇలు, జెఇలు ఉన్నా, ఆర్ అండ్ బి అధికారులతో పాటుగా పలువురు అధికారులను సమన్వయం చేసుకుంటూ ఈ పనులు చేస్తున్నా నిర్లక్ష్యం నిలువెత్తున కనిపిస్తోందదని పలువురు ఆరోపిస్తున్నారు.


మట్టి గ్రావెల్ వేయడంతో తడిపినా పైకి వస్తున్న మట్టి

అంతా నా ఇష్టం..

జెఎన్టియులో జరుగుతున్న రోడ్ల నిర్మాణాలు డ్రైనేజీ పనులు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు అధికారులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారులు అసలు ఉన్నట్ల? లేకపోతే ఈ పనులు ఎవరు చేస్తున్నట్లు? పేరుకే సంస్థ పేరు చెబుతున్నారా..నిర్మాణ పనులు ఇక్కడి వారే చేస్తున్నారా.. రూ.3 లక్షలు ఇచింది ఎవరికీ ఎందుకు ? ఇస్తే మమ్మల్ని అడిగే వారు ఎవరు ఉండరు? రాసేవారు ఎవరు ఉండరు అన్న ఆరోపణలు వస్తున్నా గానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్టు విమర్శలువస్తున్నాయి.

యానాం వార్తలు

కొత్త వేరియంట్తో అప్రమత్తంగా ఉండాలి

- ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

యానాంలో కరోనా మహమ్మారి మరోసారి విలయ తాండవం చేస్తున్న నేపథ్యంలో కొత్త వేరియంట్లతో ప్రాణాంతకరంగా మారాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ అన్ని రాష్ట్రాలకు శుక్రవారం హెచ్చరికలు జారీ చేసిందన్నారు.ప్రజలందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటిస్తూ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేసుకోవాలని సూచించారు.


యానాంలో శిలువ యాత్ర

శాంతికి ప్రతీకగా సిలువ యాత్ర

యానాంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం పలు చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. యానాం పురవీధులలో శిలువ యాత్ర నిర్వహించారు. స్థానిక రోమన్ క్యాథలిక్ చర్చ్ లో ప్రార్థనలు నిర్వహించారు.


సలాలుద్దీన్ కు చికిత్స అందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందితో ఏఎస్ఐ రమణమూర్తి

శభాష్... యానాం పోలీస్

- వ్యక్తిని కాపాడిన ఎఎస్ఐ కవల రమణమూర్తి

గురువారం అర్ధరాత్రి యానాం గౌతమీ గోదావరి నదిలో దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఓ వ్యక్తిని ఏఎస్ఐ కవల రమణమూర్తి కాపాడారు. కాకినాడకు చెందిన సలాలుద్దీన్ యానాం బాలయోగి వారధిపై నుంచి గౌతమి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వేటకు బయలుదేరిన మత్స్యకారుడు సలాలుద్దీన్ను చూసి ఒడ్డుకు చేర్చాడు. ఈ ఘటన చూసిన ఓ వ్యక్తి యానాం పోలీసులకు సమాచారం అందించగా నైట్ బీట్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ కవల రమణమూర్తి సంఘటనా స్థలానికి చేరుకుని ఆ వ్యక్తికి ప్రథమ చికిత్సగా సిపిఆర్ నిర్వహించి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. కవల రమణమూర్తి సిపిఆర్ చేయడం వల్లనే సలాలుద్దీన్ ప్రాణాలతో బయటపడ్డాడని పోలీస్ సిబ్బందిపై పలువురు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

ఇంటింటికీ పర్యటిస్తా

ప్రజాశక్తి - జగ్గంపేట

నియోజకవర్గ పరిధిలోని ఏడాది పాటు ప్రతి ఇంటికి తిరిగి ప్రస్తుత ప్రభుత్వ పనితీరు, వారి సమస్యలు అడిగి తెలుసుకుంటానని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం జగ్గంపేట టిడిపి కార్యాలయంలో మండలం సంబంధించిన క్లస్టర్ ఇన్చార్జిలకు, బూత్ కమిటీ ఇన్చార్జిలకు యూనిట్ కమిటీ ఇన్చార్జిలకు గ్రామ పార్టీ అధ్యక్షులకు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శిలకు శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 8వ తేదీ నుంచి తన స్వగ్రామమైన ఇర్రిపాకలో ప్రారంభించి రెండు రోజులపాటు పర్యటించి రోజుకు 150 గృహాలకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటానన్నారు ప్రజాక్షేత్రంలో వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అన్నారు. శిక్షణా తరగతులకు రాష్ట్ర కార్యాలయం నుండి పరిశీలకులుగా విచ్చేసిన శివ శంకర్, నియోజవర్గ పరిశీలకులు రామిశెట్టి సత్యనారాయణ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎన్నికలకు సంవత్సరం కాలం ఉందని క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ కమిటీలు, యూనిట్ కమిటీలు కలిసి ప్రతి 50 కుటుంబాలకు ఒక కుటుంబ సాధికారక సారధి, మహిళా సారధినీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతిరోజు కొంత సమయం కేటాయించి ప్రతి ఇంటికి వెళ్లే ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయవలసిన అవసరాన్ని తెలియ చేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్విఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జిలు జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు బస్వా సూర్య ప్రకాష్ రావు కొత్త కొండబాబు, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కమిటీ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, గ్రామ కమిటీ ప్రధాన కార్యదకర్శులు పాల్గొన్నారు.


జగ్గంపేట మండలం శిక్షణ తరగతులలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ

నూకాంబికకు రూపాయి నాణేలతో అలంకరణ

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలో గ్రామ దేవతగా విరాజిల్లుతున్న శ్రీ నూకంబిక అమ్మవారిని రూపాయి నాణేలతో శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేపట్టారు. కొత్త అమావాస్య పూజల్లో భాగంగా స్థానిక స్టేషన్ సెంటర్లోని నూకాలమ్మ ఆలయంలో నూకాంబిక అమ్మవారికి పూజలు నిర్వహించారు. చైత్ర పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని రూపాయి నాణెములతో ప్రత్యేక రీతిలో అలంకరించారు. అనంతరం భక్తుల దర్శనార్థం అనుమతించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ పూజల్లో ఆలయ కమిటీ నాయకులు వల్లురి బల్లియ్య, యార్లగడ్డ శ్రీనివాసు, పెనుమర్తి పూర్ణ వీర వెంకట సత్యనారాయణ, నేతి బంగారం, బోళ్ల శేఖర్, పేకేటి చిరంజీవి, మద్దుకూరి జోగారావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో ఆరు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగిన శ్రీ శంగార వల్లభ స్వామి కళ్యాణ ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఈ ముగింపు ఉత్సవంలో సుమారు 5 వేల మంది పాల్గొన్నారని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

యథేచ్ఛగా మట్టి దోపిడీ

ప్రజాశక్తి - కొత్తపేట

నియోజకవర్గ ప్రజాప్రతినిధి కనుసన్నల్లో గోదావరి పరివాహకం ప్రాంతాల్లో యథేచ్ఛగా మట్టి దోపిడీకి గురవుతోందిని టిడిపి నాయకులు ఆరోపించారు. శుక్రవారం కొత్తపేటలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్తిబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు ధర్నాల రామకష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కంఠంశెట్టి శ్రీను, కొత్తపేట టిడిపి అధ్యక్షులు గుబ్బల మూర్తి మాట్లాడుతూ .అధికార పార్టీ నేతలకు మట్టి ఆదాయ వనరుగా మారిందన్నారు. అడ్డు అదుపు లేకుండా కొల్లగొడుతున్న మట్టిని ఇతర ప్రాంతాలకు ప్రత్యేకించి ఇటుక బట్టీలకు తరలిస్తూ అక్రమార్కులు రూ.కోట్లకు పడగలెత్తుతున్నారని అన్నారు. నాలుగేళ్లుగా నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతున్నా, అధికారులు కన్నెత్తి చూడలేకపోతున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తున్న వారిని వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కొత్తపేటలో శుక్రవారం టిడిపి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మట్టి అక్రమాలను అరికట్టకపోతే భావితరాలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వరద సమయాల్లో లంక గ్రామాలకు పెనుముప్పు పొంచి ఉందన్నారుర.. వర్షాలకు పల్లపు ప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదం ఉందన్నారుర. అధికార యంత్రాంగం మట్టి దోపిడీని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు కోరారు.


న్యాయవాదులను సత్కరిస్తున్న తోటి పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 1980-85 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది వృత్తి చేపట్టి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న న్యాయవాదులు పల్లెటి రాజకుమార్, సూరంపూడి శ్రీనివాసులను తోటి పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ పేదలకు న్యాయం అందించడం, న్యాయపరమైన సమస్యలు రాకుండా చూడడం తప్తినిచ్చిందన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేక నాగరాజు, ఎం.రామకష్ణ, ఆర్. వెంకటరమణ, జానకిరామ్, సూర్యకష్ణ, లావణ్య, జానకిరత్నం, శ్రీవాణి సుజాత, గ్రామ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్న సర్పంచ్

ఘనంగా అన్నదానం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

శ్రీరామనవమి వేడుకల ముగింపు సందర్భంగా మండలంలోని దమ్మెన్నులో రామాలయం వద్ద శుక్రవారం భారీ అన్నదానం నిర్వహించినట్టు దేవాలయ కమిటీ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ గురజర్ల వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. గ్రామస్తులు, పరిసర గ్రామాల భక్తులు సుమారు 1500 మంది అన్నదానంలో పాల్గొన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కానుబోయిన పెదపుల్లయ్య, పెచ్చెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆసరా చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ సతీష్

అభివృద్ధి, సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అభివృద్ధి, సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్కుమార్ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ఎయిమ్స్ కళాశాల ప్రాంగణంలో నగర పంచాయతీ ఛైర్మన్ కె. ప్రవీణ్ అధ్యక్షతన వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎంఎల్ఎ చెక్కు పంపిణీ చేశారు. అనంతరం ఎంఎల్ఎ సతీష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని సుమారు రూ.రెండు లక్షల కోట్లు వివిధ పథకాల రూపంలో పేదలకు నేరుగా చేరాయని తెలిపారు. ఈ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరల జగనన్న ప్రభుత్వమే రావాలని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం వచ్చేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోలా గంగ భవాని, కౌన్సిలర్లు, సర్పంచులు, జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం-పర్యావరణంపై కరువైన పర్యవేక్షణ

ప్రజాశక్తి - మామిడికుదురు


చెత్తకుప్పలో పడి ఉన్న మొక్కలు

పచ్చదనం - పర్యావరణ పరిరక్షణ కొరకు రూ.లక్షలు వెచ్చిస్తున్నా క్షేత్ర స్థాయిలోనే పర్యవేక్షణ కరువైంది. మామిడికుదురు మండలం పరిధిలో ఉపాధి హామీ చట్టం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వివిధ రకాల మొక్కలు అటవీశాఖ పంపిస్తున్నా అధికారులు నిర్లక్ష్యంతో క్షేత్రస్థాయిలో చెత్త కుప్పల పాలవుతున్నాయి. గత ఏడాది జూన్ లో వచ్చిన మొక్కలు ఎన్ని, నాటినవి ఎన్ని, బతికిన మొక్కలు ఎన్ని అని పరిశీలిస్తే వారి వద్ద సరైన సమాచారం దొరకలేదు. గత ఏడాది వరదల సమయంలో లంక గ్రామాల్లో వేలాది మొక్కలు నాటారు. అన్ని మొక్కలు కొట్టుకుపోయాయి. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో కొన్ని మొక్కలు నాటారు. వాటి పర్యవేక్షణ గాలికి వదిలేయడంతో అలా మాడిపోతున్నాయి. మరికొన్ని మొక్కలు ఉపాధి హామీ కార్యాలయం ఎదుట చెత్తకుప్పలో పడవేశారు. ఇదేనా పచ్చదనం పర్యావరణ పరిరక్షణ అని ప్రజల విమర్శిస్తున్నారు.

అప్పారావు మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి - కాకినాడ

సిపిఎం కార్యకర్త కళింగపట్నం అప్పారావు మృతికి సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. శుక్రవారం ప్రతాప్నగర్లోని ఆయన నివాసానికి వెళ్లి అప్పారావు పార్థివ దేహానికి సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ సిపిఎం జిల్లా నాయకులు జి.బేబీరాణి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ అప్పారావు సిపిఎం కార్యకలపాల్లో చురుగ్గా పాల్గొనే వారని, ప్రతిరోజు పార్టీ కార్యాలయానికి వచ్చేవారని అన్నారు. అప్పారావు నిబద్ధత గలిగిన కార్యకర్త అని అన్నారు. సిపిఎం నాయకులు సిహెచ్. అజయ్ కుమార్, కె.వీరబాబు, టి.రాజా, పి.వీరబాబు, ఎం.జి.సూరిబాబు, సిహెచ్. విజయ్ కుమార్, రవి, చైతన్య రెడ్డి, ఎన్ .సూర్య నారాయణ, దినేష్ తదితరులు అప్పారావు పార్థివదేహం వద్ద శ్రద్ధాంజలి ఘంటించారు.

పిహెచ్సి ప్రారంభానికి ఎదురుచూపులు

ప్రజాశక్తి-మండపేట

ద్వారపూడిలో నిర్మించిన పిహెచ్సి ఎప్పుడు ప్రారంభిస్తారని అటు వైద్య సిబ్బంది ఇటు రోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. సుమారు 3నెలలు క్రితమే భవనం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం పాత భవనంలో రోగులకు సేవలు అందిస్తున్నారు. అన్ని నూతన భవనంలో వైద్యసేవలు ప్రారంభిస్తే 11గ్రామాల ప్రజలకు ఉపయుక్తమని పలువురు అంటున్నారు.


ద్వారపూడి నూతన పిహెచ్సి భవనం